General News

# ఆశ్రయం కల్పిస్తామని అఘాయిత్యం

## ఇద్దరు మైనర్లపై ఐదుగురు అత్యాచారం

- జనగామలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
- నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

**జనగామ , మన చౌరాస్తా :** అభశుభం తెలియన ఇద్దరు ఆడ పిల్లలు రాత్రి పూట ఎటు వెళ్లాలో దిక్కుతోచనిస్థితిలో ఆశ్రయం కోసం అర్థిస్తే వారి జీవితాలనే ఆగం చేశారు. ఇద్దరు మైనర్ బాలికలపై ఐదుగురు నిందితులు సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. ఆలస్యంగానైనా విషయం బయటకు వచ్చింది. నిందితులను పోలీసులు అరెస్టు చేసి పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని సంరక్షణ గృహంలో ఆశ్రయం పొందుతున్న బాలికలు అక్కడ ఇమడలేక బయటకు పారిపోయారు. జనగామ చేరుకుని పరిచయం ఉన్న వారికి ఫోన్ చేయడంతో వారిని తీసుకెళ్లిన యువకుడు బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. హైదరాబాద్ ఐఎస్ సదన్ పరిధిలో బాలికల కోసం ప్రైవేటు సంస్థ నిర్వహణలో పునరావాస కేంద్రం నడుస్తోంది. జనగామకు చెందిన 14 ఏళ్ల బాలిక మూడు నెలలుగా ఇక్కడ ఉంటోంది. మల్కాజిగిరికి చెందిన 15 ఏళ్ల మరో బాలిక సెప్టెంబరు 18 నుంచి ఆశ్రయం పొందుతోంది. వీరిద్దరికి తల్లిదండ్రులున్నా కుటుంబ సమస్యల నేపథ్యంలో వారిని హాస్టల్లో చేర్పించారు. సంరక్షణ గృహంలో బాలికల మధ్య స్నేహం పెరిగి అక్కడి నుంచి పారిపోవాలనుకున్నారు. సెప్టెంబరు 24న కిటికీ నుంచి బయటకు దూకి పారిపోయారు. ఈ ఘటనపై హాస్టల్ నిర్వాహకులు ఫిర్యాదు చేయడంతో సైదాబాద్ పీఎస్‌లో మిస్సింగ్ కేసు నమోదైంది. 24వ తేదీ రాత్రి 8 గంటలకు బాలికలు జనగామ చేరుకున్నారు. బాలికల్లో ఒకరు బస్టాండ్ సమీపంలో ఉన్న పాన్‌షాప్ నిర్వాహకుడు సాయిదీప్ దగ్గర ఫోన్ తీసుకుని తనకు పరిచయం ఉన్న నాగరాజుకు ఫోన్ చేసింది. అక్కడకు వచ్చిన అతడు వారికి ఆశ్రయం కల్పిస్తానని తనతో తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. బస్టాండు దగ్గరే మరో బాలిక ఒంటరిగా ఉండి పోవడాన్ని గమనించిన పాన్‌షాప్ యజమాని సాయిదీప్ ఆశ్రయం కల్పిస్తానంటూ నమ్మించి పక్కనే ఉన్న బేకరీకి తీసుకెళ్లి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. సాయిదీప్‌తో పాటు బేకరి నిర్వాహకుడు రాజు బాలికపై అత్యాచారం చేశాడు. నాగరాజు



తీసుకెళ్లిన బాలికను 25వ తేదీ ఉదయం తీసుకొచ్చి బస్టాండు దగ్గర విడిచిపెట్టాడు. బాలికల గురించి సమాచారం తెలుసుకున్న సాయిదీప్, రాజుల మిత్రులు అఖిల్, రోహిత్‌లు హైదరాబాద్ తీసుకెళ్తామంటూ వారిని కారులో వేర్వేరు ప్రదేశాలకు తిప్పారు. వారిపై లైంగిక దాడికి పాల్పడి తిరిగి బస్టాండ్ దగ్గరే వదిలేశారు. అప్పటికే బాలికల కోసం గాలిస్తున్న పోలీసులకు జనగామ బస్టాండ్ దగ్గర కనిపించడంతో వారిని సైదాబాద్ పీఎస్‌కు తీసుకొచ్చారు. అనంతరం పునరావాస కేంద్రం నిర్వాహకులకు అప్పగిం చారు. సంరక్షణ కేంద్రంలో బాలికలు దిగులుగా కనిపించడంతో వారిని భరోసా కేంద్రం నిపుణులతో కౌన్సిలింగ్ ఇప్పించారు. దీంతో వారు తమకు జరిగిన అన్యాయం వివరించారు. సైదాబాద్ పోలీసులు నిందితులైన ఐదుగురు యువకులను అరెస్ట్ చేసి వారిపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

# జనగామ ఎంసీహెచ్‌లో మైగ్రేషన్ లొల్లి

- మా జిల్లా కాదంటూ పేషంట్‌ను పట్టించుకోని డాక్టర్లు

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ ఎంసీహెచ్ దవాఖాన మాత్రం పేరుకే పెద్ద ఆస్పత్రి కానీ సేవలు మాత్రం అంతంతే.. ఇక్కడ డాక్టర్లు వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ దవాఖాన అంటే అందరికీ వైద్యం అందించాలి. కానీ జనగామ మెటర్నిటీ హాస్పిటల్ డాక్టర్లు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నారు. శుక్రవారం ఉదయం యాదగిరి గుట్టకు చెందిన మిట్ట శృతి అనే గర్భిణి జనాగమ ప్రాంత నివాసి అయిన తన తల్లి జనగామ చంపక్ హిల్స్ లోని మెటర్నిటీ హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. ఓపీ రపిస్తున్న తరుణంలో ఆధార్ కార్డు ప్రకారం యాదగిరిగుట్ట అని ఉన్న కారణంగా వేరే జిల్లా నుంచి ఇక్కడికి రావొద్దు మీరు అక్కడే చూపిం



చుకోవాలి అని మహిళాను వారి తల్లిపై దుర్భశాలడుతూ దురుసుగా ప్రవర్తించారు. వారి తల్లి మాది జనగామనే అయినా కూడా గత కొన్ని నెలలుగా నుంచి కూడా ఇక్కడే చూపింకుంటున్నాం.. అని వాదిస్తున్న వినకుండా ఇక్కడ చూడరు అని డ్యూటీ డాక్టర్ చెప్పడంతో వారు వెంటనే మీడియాను ఆశ్రయించారు. డాక్టర్లపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు ఉన్నతాధికారులను కోరారు.



# సమర్ధవంతంగా 'సర్వే'

- జనగామ కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

**జనగామ , జ్వాల :** జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన కుటుంబ డిజిటల్ హెల్త్ కార్డుల సర్వే ప్రక్రియను అధికారులు సమర్ధవంతంగా నిర్వరిస్తున్నారని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. గురువారం, జనగామ మండలంలోని ఎర్రగొల్లపహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలో గల పెద్దతండా వై లో నిర్వహిస్తోన్న డిజిటల్ హెల్త్ కార్డు సర్వేను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అక్టోబర్ 3 నుంచి 7 వరకు అయిదు రోజుల పాటు జరిగే ఈ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి, ఆయా కుటుంబాల సమగ్ర వివరాలను సేకరించి, సరైన విధంగా నమోదు చేయాలని సూచించగా, అధికారులు సమర్ధవంతంగా.... బాధ్యతయుతంగా చేస్తున్నారన్నారు. ఈ సర్వే కోసం క్షేత్రస్థాయిలో నోడల్ అధికారులను, సమన్వయ అధికారులను, వివిధ శాఖల అధికారులతో బృందాలను కలెక్టర్ నియమించామన్నారు. ఈ మేరకు జనగామకు సంబంధించి.. జనగాం మండలంలోని పెద్ద తండా వై పరిధిలో 138 కుటుంబాలను, మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చే 24వ వార్డులోని పాత బీట్ బజారు, కుర్మవాడ, నాగులకుంట లోని 423 కుటుంబాలను, అలాగే ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గానికి సంబంధించి రఘునాథపల్లి మండలంలోని కన్నాయిపల్లిలో 196, మాధారం గ్రామంలో 178 కుటుంబాలు, అదే విధంగా పాలకుర్తికి సంబంధించి.. పాలకుర్తి మండలంలోని రాఘవాపురం గ్రామంలోని 165 కుటుంబాల్లో సర్వే తుది దశ కు చేరుకుందని కలెక్టర్ తెలిపారు. సర్వే పూర్తయిన తర్వాత.... ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు సర్వే వివరాలు నమోదు అయ్యాయా.... లేదా అని ప్రతీ కుటుంబ వివరాలను ఒకటికి.. రెండు సార్లు చెక్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ సుహాసిని, జడ్పీ సీఈఓ సరిత, ఎంపీడీఓ సంపత్, సర్వే బృంద సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# గుండ్లగడ్డలో శరన్నవరాత్రి ఉత్సవాలు

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ గుండ్లగడ్డ కృష్ణ బావి వద్ద గత 9 సంవత్సరాలుగా అమ్మవారి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారు. అక్కడి ప్రజలకు అనుకున్న కోరికలు నెరవేర్చే తల్లిగా ప్రగాఢ నమ్మకం. వేడుకల్లో భాగంగా శుక్రవారం అమ్మవారి సన్నిధిలో దాత ఎండీ అంజద్ అలీ (సబ్ రిజిస్టర్) సాయంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీగణేష్ దుర్గ భవాని యూత్ నాయకులు గట్టు దామోదర్, కొండ వీరేశం, బండవరం రాజేష్, శేషు విరాట్ జీ, దుబాయ్ శ్రీనివాస్, గుదినీయ త్రీయంబకేష్, చెల్లోజు నవీన్ కుమార్, ఆకుల నరేష్, గోగికార్ శివాజీ, బొల్లం కార్తీక్, ఎర్రగుంట్ల రమేష్, కొత్తపల్లి సత్తయ్య, బొడ్ల సాయిదత్త తదితరులు పాల్గొన్నారు.